ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవీ
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్


PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :241 | 26 ఆదివారం, జులై 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

- మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు - ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య




న్యూఢిల్లీ,జూలై25( ప్రజా వీక్షణం ):

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు.

## నా దీక్షనే అనుమానిస్తారా...?

- కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా
- విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



న్యూఢిల్లీ,జూలై25( ప్రజా వీక్షణం ):

దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలా ంటి రహస్య ఒప్పందమూ చేసుకో లేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

## కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా..!

- కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?
- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం



న్యూఢిల్లీ,జూలై25( ప్రజా వీక్షణం ):

“ నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ”

...మిగతా 2 లో...

## ధర్మేంద్ర రాజీనామా... యువత సాధించిన విజయం

హైదరాబాద్,జులై 25 ( ప్రజా వీక్షణం ):

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సీజీపీతోపాటు విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తలొగ్గుతూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్లు సీజీపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పందించారు. తాజా సందర్భాన్ని దేశంలోని యువతకు ఇది ఒక గొప్ప విజయంగా హరీశ్ రావు అభివర్ణించారు.. సామాజిక దృక్పథంలో వస్తున్న మార్పు నిజంగానే కనిపిస్తోంది. విద్యార్థులందరికీ అభినందనలు.. అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఈ గొప్ప దేశంలోని విద్యార్థులు, యువత, 'జెన్-జెడ్' టీంకు అభినందనలు. ఈ విజయం మీదే. మీకు మా మద్దతును అందించినందుకు సంతోషంగా ఉంది.. అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.



## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం...

- గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే

న్యూఢిల్లీ,జూలై25( ప్రజా వీక్షణం ):

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

...మిగతా 2 లో...

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్..

# 'దేశమే ముందు' అని ప్రశంస

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్
- ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి
- పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే “దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు” అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు.

...మిగతా 2 లో...

## డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

### నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

- ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించడంతో నిరసన విరమించిన సీజేపీ
- నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ
- 36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన
- కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన



నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. ప్రభు త్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు.మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు.

...మిగతా 2 లో...



## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ,జులై 25 ( ప్రజా వీక్షణం ):

ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## సూపర్ సిక్స్ పథకాలను

# అమలు చేస్తున్నాం...

- సామాన్యుడిలా ప్రజల మధ్యే ఉంటా
- వంటగదిని ఫార్మసీగా, ఆహారాన్ని ఔషధంగా మార్చుకుందాం
- ఆస్పరిలో సంజీవిని పథకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు



కర్నూలు,జులై 25 ( ప్రజా వీక్షణం ):

తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని.ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించిన సీఎం.. వంటగదిని ఫార్మసీగా, ఆహారాన్ని ఔషధంగా మార్చుకుంటే ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం ఉండదని హితవు పలికారు.

...మిగతా 2 లో...

## విద్యార్థుల పోరాటానికి

# తలొగ్గిన మోడీ

- కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్,జులై 25 ( ప్రజా వీక్షణం ):

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు.

...మిగతా 2 లో...

GENERAL NEWS
26 ఆదివారం, జులై 2026
2
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

# సంపాదకీయం

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్నట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు-నిహంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.

## నా దీక్షనే అనుమానిస్తారా...?

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ ÷ఔసనీబిబబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు..? ఏం ఒప్పందం జరిగింది..? అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా..? ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా..? దిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు.

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

మొదటిపేజీ తరువాయి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం...

మొదటిపేజీ తరువాయి

సాంకేతికతను జోడిస్తూ 'ఏఐ డాక్టర్' సేవలను అందుబాటులోకి తెచ్చి, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొ÷ల్‌ను డిజిటలైజ్ చేస్తామని వెల్లడించారు. అలాగే భూ హక్కులకు భద్రత కల్పించేందుకు 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. కరవు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆలోచించి పంటలు వేయాలని విజ్ఞప్తి చేస్తూనే, ఆలూరు ప్రాంతంలో తాగునీరు, రోడ్ల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రాయలసీమ సస్యశ్యామలానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించిన చంద్రబాబు, వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును, 2028 నాటికి రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని పూర్తి చేస్తామని స్పష్టమైన గడువు విధించారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధీ జరగలేదని విమర్శిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు. విద్యార్థుల డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

## కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా..!

మొదటిపేజీ తరువాయి

20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

మొదటిపేజీ తరువాయి

పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

మొదటిపేజీ తరువాయి

ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు.అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

## డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

### నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

మొదటిపేజీ తరువాయి

నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు.ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్..

## 'దేశమే ముందు' అని ప్రశంస

మొదటిపేజీ తరువాయి



క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు .నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలి..**

**కళాశాల విద్యార్థులకు అవగాహన..**

**జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రవిశంకర్..**

దేవరకద్ర, జూలై 25 ప్రజా వీక్షణం

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రవి శంకర్, సూచించారు. శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంతో పాటు గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలీస్ వాల్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్లు, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడులు, లాటరీలు, కూరియర్, కేవైసీ అప్‌డేట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు గ్రామాలలో నూతనంగా పోలీసు వాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవలను త్వరగా పొందేందుకు పోలీస్ వాల్ ఎంతో ఉపయోగపడుతుందని, ఇందులో అత్యవసర సంప్రదింపు నంబర్లు, పోలీసు సేవలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అందు బాటులో ఉంటుందని వివరించారు.అలాగే సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్ లో 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళ, ఎస్సై భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

**ఐదో రోజు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు**

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 25 (ప్రజా వీక్షణం)

రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించటంతోపాటు రాబోయే అధ్యాపకుల నియామకాల్లో వారి సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిర్వహిస్తున్న ఆందోళన శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ ఆందోళనలో భాగంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మానవహారంగా ఏర్పడి తమ ఐక్యతను చాటుతూ, తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపారు. విశ్వ విద్యాలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను ప్రభుత్వం గుర్తించి, తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే అధ్యాపకుల నియామక ప్రక్రియలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవా కాలాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, విశ్వ విద్యాలయాలకు ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న అధ్యాపకులకు ముందుగా న్యాయం చేసి, అనంతరం కొత్త నియామకాలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.శాశ్వత అధ్యాపకులతో సమానమైన విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాల్లో తీవ్ర వ్యత్యాసం ఉండటం బాధాకరమని, సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి, యూజీసీ వేతన ప్రమాణాలకు అనుగుణంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు తగిన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం ఉపాధ్యక్షుడు డా. హీరా బట్టు నాయకత్వం వహించగా, సంయుక్త కార్యదర్శి డా. పి. ప్రశాంతి, సభ్యులు లిఖిత, శ్రీ శ్రీరాముడు, బాబులు, డా. ఎఫ్రైమ్ బాబు, డా. పుత్రయ్య, డా. రమణ, డా. సురేష్, డా. ప్రదీప్, డా. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ బీసీల పార్టీ.... జగన్‌ది కుల రాజకీయాల డ్రామా:

**బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు**

**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియామకం పట్ల చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు**

విజయవాడ:జులై 25(ప్రజా వీక్షణం)

మాజీ వైస్సార్సీపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయవాడలో మీడియాతో మాట్లా డుతూ.. తనను పశ్చిమ ఇన్‌ఛార్జ్‌గా నియమించినందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి, జాతీయ జనరల్ సెక్రటరీ నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ చేపట్టిన 'బీసీ గర్జన'పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీసీ నేత జింకా వెంకటనరసయ్య గొంతు కోసి, వారి పునాదులపై పైకి లేచిన చరిత్ర వైఎస్ కుటుంబానిది అని బుద్దా వెంకన్న మండిపడ్డారు. అమర్‌నాథ్ గౌడ్ హత్య జరిగినప్పుడు సీఎంగా ఉన్న జగన్.. కనీసం ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని, అప్పట్లో బీసీ మంత్రులు ఏమయ్యారని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అన్నదమ్ముల్లా కలిసి ప్రజల కోసం పనిచేస్తుంటే, దీన్ని ఓర్వలేక జగన్ రాజకీయ చదరంగం ఆడుతున్నారని ఆరోపించారు. కులం కంటే ప్రజాశ్రేయస్సే ముఖ్యమని కూటమి నాయకులు భావిస్తుంటే, జగన్ మాత్రం కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్ల కాలంలో బీసీలకు ఏం చేశారో బహిరంగ చర్చకు రావాలని బుద్దా వెంకన్న సవాల్ విసిరారు. "రేపు నేను పోటీ చేస్తున్నా.. నా కులం ఓట్లు తప్ప మరే కులం ఓట్లు అవసరం లేదని చెప్పే దమ్ము జగన్‌కు ఉందా?" అని నిలదీశారు. అన్ని కులాలు కలిసి ఓట్లు వేస్తేనే ఆయన అసెంబ్లీకి వెళ్లారనే ఇంగితం లేదా అని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్‌ల వరకు ఆ వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నారని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవం, ఉన్నత హోదా కల్పించింది ఒక్క టీడీపీలోనే సాధ్యమైందని ఉద్ఘాటించారు. జగన్ పాలనలో 74 మంది బీసీలు హత్యకు గురైతే అప్పుడు మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి జగన్‌ను ఇంటికి కూర్చోబెట్టినా ఆయన బుద్ధి మారలేదని విమర్శించారు. కాపులు, బీసీలు, దళితులంటూ విడివిడిగా సభలు పెట్టి కుల రాజకీయాలను రెచ్చగొడుతున్న జగన్ డ్రామాలలో ఎవరూ ఇరుక్కోవద్దని విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతను దెబ్బతీసి లబ్ధి పొందాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# పారా లీగల్ వాలంటీర్ల దరఖాస్తులకు ఆహ్వానం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీదేవి

**ఏలూరు జిల్లాలో పారా లీగల్ వాలంటీర్లుగా సేవ చేసేందుకు అవకాశం**

**ఆగస్టు 05 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన**

ఏలూరు, జూలై 25(ప్రజా వీక్షణం)



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు కేంద్రంగా పారా లీగల్ వాలంటీర్లుగా పని చేయడానికి ఆసక్తి గల అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎస్. శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాజసేవపై ఆసక్తి కలిగి, స్వచ్ఛందంగా కక్షిదారులకు మరియు న్యాయ సేవాధికార సంస్థకు సహకరించేందుకు ముందుకు వచ్చే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి అని తెలిపారు అలాగే విద్యార్థులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు, వైద్యులు, మాజీ సైనికులు, అంగన్‌వాడీ టీచర్లు, ట్రాన్స్‌జెండర్లు, సీనియర్ సిటిజన్లు, మరియు ఎన్.సి.సి / ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు సమాజ సేవపై ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 05వ తేదీ లోపు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఏలూరు వారికి అందే విధంగా పంపాలని తెలియజేస్తూ జిల్లా సమాచార శాఖ, ఏలూరు వారిచే జారీ చేయడమైనది.

# ప్రజల కళ్లల్లో వెలుగులే మా ప్రభుత్వ లక్ష్యం: ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**మేయర్ నూర్జహాన్‌తో కలిసి ఏలూరులో రూ.3 కోట్లతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలకు శిలాఫలకాల ఆవిష్కరణ**

**వైసీపీ నేతల గారడీ మాటలను ప్రజలు నమ్మవద్దు**

ఏలూరు, జూలై 25:(ప్రజా వీక్షణం)

కోటి ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల కళ్లల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ముఖ్యంగా వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో ఏలూరు నగరంలో రూ. 3 కోట్ల వ్యయంతో 22వ డివిజన్ సత్రంపాడు ఎం.ఆర్.సి. కాలనీలో, 25వ డివిజన్ శనివారపుపేట కొత్త ఎన్టీఆర్ కాలనీలో, మరియు 6వ డివిజన్ మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద చేపట్టనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఘనంగా ఆవిష్కరించి, స్థానికులతో కొబ్బరికాయలు కొట్టించారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉండగా, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు ప్రత్యక్షంగా తెలియజేసే ఉద్దేశంతోనే ఈ శిలాఫలకాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్న ఏకైక లక్ష్యంతో సీఎంఆర్ఎఫ్, ఎన్టీఆర్ వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే, ఆరోగ్య మందిర్ల ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై మరింత ధీమా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి నాయకులు ప్రజా సంక్షేమానికి అంకితమై అహర్నిశలు పాటుపడుతుంటే, సంక్షేమ పాలనతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్న సమయాన్ని చూసి ఓర్వలేక 'గొడ్డలి పార్టీ' నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు లేనిపోని రాద్ధాంతాలు, అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుంటే, గారడీ మాటలు చెప్పి మభ్యపెట్టాలని చూస్తున్న ఆ గారడీ మాటలను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని, నిరంతరం అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ, ఈ మూడు ప్రాంతాల్లో ఒక్కోచోట కోటి రూపాయల వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో 80 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్ల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కొన్ని ఇబ్బందుల కారణంగా ప్రస్తుతం నగర ప్రజలకు ఒంటిపూట మంచినీటిని సరఫరా చేస్తున్నామని, త్వరలోనే రెండుపూట్లా సమృద్ధిగా నీటిని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, టీడీపీ నగర సెక్రటరీ రెడ్డి నాగరాజు, జనసేన నగర అధ్యక్షుడు వీరంకి పండు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కస్తూరి తేజస్విని, క్లస్టర్ ఇన్చార్జులు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, గూడవల్లి వాసు, పైడి వెంకటరావు, కార్పొరేటర్ గున్నిపూడి శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆర్నేపల్లి తిరుపతిరావు, పలువురు డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..

దేవరకద్ర, జులై 25 ప్రజా వీక్షణం



ఆషాడశుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా కల్బుర్గిలో శనివారము షైన్ ఆర్క్ లిటిల్ రాక్స్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ఉపాధ్యాయులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

## చింతలపూడి పోలీస్ స్టేషన్‌లో ప్రతిభావంతుడైన కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం!

### అక్రమ నాటు తుపాకుల స్వాధీనం కేసులో విశేష ప్రతిభ..

### కానిస్టేబుల్ ఎం. నాగాంజనేయులుకు ప్రశంసా పత్రం అందజేత

ఏలూరు జిల్లా, చింతలపూడి:జులై 25(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల సంచలనం సృష్టించిన అక్రమ నాటు తుపాకుల స్వాధీనం కేసులో అత్యంత సమర్థవంతంగా పనిచేసి, తన విశేష ప్రతిభను కనబరిచిన కానిస్టేబుల్ ఎం. నాగాంజనేయులును స్థానిక ఎస్ఐ కె. సతీష్‌కుమార్ ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో కానిస్టేబుల్ నాగాంజనేయులు ప్రదర్శించిన అంకితభావం, నిబద్ధత మరియు అప్రమత్తతలను ఎస్ఐ సతీష్‌కుమార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన చేసిన ప్రతిభావంమైన సేవలకు గుర్తింపుగా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందజేశారు."పోలీసు శాఖ ఉన్నత ప్రమాణాలను నిలబెట్టడంలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకం. నాగాంజనేయులు చూపిన ఈ చొరవ మరియు పనితీరు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువస్తుంది. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన, సేవలను అందించాలి."అని కె. సతీష్‌కుమార్ చింతలపూడి ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొని కానిస్టేబుల్ నాగాంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపారు.



## అమరావతి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి అభినందనీయం

### నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

గుంటూరు : జూలై 25 ( ప్రజా వీక్షణం )

పబ్లిక్ పాలసీ డెవలప్మెంట్ ఫోరమ్ నిర్వహించిన అమరావతి అభివృద్ధి, సలహాలు, సూచనలు కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం గుంటూరు జిల్లా గ్రంధాలయంలో వి టేబుల్ సమావేశంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు.అమరావతి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అభినందనీయం అని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. రైతులకు ప్లాట్లు ఇచ్చిన చోట వారికి ఆర్థికంగా చేయూత ఇచ్చిన భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి అన్నారు. ఈ సమావేశంనకు ప్రముఖ జర్నలిస్ట్ చెవుల కృష్ణాంజనేయులు అధ్యక్షత వహించగా శాఖమూరి శ్రీనివాస ప్రసాద్ నిర్వహణ భాద్యతలు చూసారు.ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్,సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య,లిడ్ కాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు,రామనాధం,పువ్వాడ సుధాకర్,వందనాదేవి, లీలా రాణి,కనకం శ్రీను పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




## అరుణాచలంలో విషాదం.. మోక్ష మార్గంలో ఇరుక్కుని ఆంధ్రప్రదేశ్ భక్తుడు మృతి!

తిరువణ్ణామలై:జులై 25(ప్రజా వీక్షణం)

తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలేశ్వర గిరిప్రదక్షిణ మార్గంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ ఆలయంలో (స్థానికంగా మోక్ష మార్గంగా పిలిచే గుహ) ఇరుక్కుపోయిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ భక్తుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మణికుమార్ (36) తన కుటుంబ సభ్యులతో కలిసి తిరువణ్ణామలైలోని శ్రీ ఉన్నాములయ్యమ్మన్ సమేత అరుణాచలేశ్వర స్వామి దర్శనానికి వెళ్లారు. స్వామివారి దర్శనం ముగిసిన అనంతరం శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ ఆలయానికి చేరుకున్నారు. తెలుగు భక్తులు దీనిని ఎంతో భక్తితో 'మోక్ష మార్గం' అని పిలుస్తుంటారు.గుహ ఆకారంలో ఉండే ఈ ఆలయంలో భక్తులు వెనుక ద్వారం నుంచి పడుకుని లోపలికి వెళ్లి, ఇరుకైన మార్గంలో పాకుతూ ముందువైపు ద్వారం గుండా బయటకు వస్తుంటారు. అయితే, మణికుమార్ శరీరాకృతి కొద్దిగా లావుగా ఉండటంతో గుహ మధ్యలోనే ఇరుక్కుపోయారు. ఆయనను సురక్షితంగా బయటకు తీసేందుకు కుటుంబ సభ్యులు, తోటి భక్తులు ఎంతగానో ప్రయత్నించినా సాధ్యపడలేదు. ఇరుకైన ప్రదేశం కావడంతో కొద్దిసేపటికి ఆయనకు ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నారు.అనంతరం ఇతర భక్తులు తీవ్రంగా శ్రమించి ఆయన్ను గుహ నుంచి వెలికితీసి, వెంటనే 108 అంబులెన్స్‌లో తిరువణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. స్వామి దర్శనానికి వెళ్లిన చోటే భక్తుడు ఇలా విధి వశాత్తూ ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది. బంధువుల రోదనలు అందరినీ కలచివేశాయి.




# ఏలూరు జిల్లాలో భగ్నమైన హత్య కుట్ర... అక్రమ నాటు తుపాకుల తయారీ ముఠా అరెస్ట్!




### చింతలపూడిలో పోలీసుల తనిఖీలు: 6 నాటు తుపాకులు, తూటాలు స్వాధీనం

### ఆయుధాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడి: ఐదుగురు నిందితులు రిమాండ్‌కు!

ఏలూరు/చింతలపూడి జులై 25(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలో అక్రమ నాటు తుపాకుల తయారీకి పాల్పడుతున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఒక హత్యకు పన్నిన భారీ కుట్రను పోలీసులు సమర్థవంతంగా భగ్నం చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీ ఎస్ ఆదేశాల మేరకు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ బీహెచ్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన నిత్య వాహన తనిఖీల సమయంలో, ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సోదా చేయగా ఒక నాటు తుపాకి, మరియు ఒక లైవ్ బులెట్ లభించాయి. పట్టుబడిన నిందితులను గట్టిగా విచారించగా, ఒక హత్య కోసం వీరు ఈ కుట్ర పన్నినట్లు మరియు నాటు తుపాకులు తయారు చేసే ప్రధాన ముఠా వివరాలు వెలుగులోకి వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, నాటు తుపాకులు తయారు చేస్తున్న మరో ముగ్గురు నిందితులను కూడా అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు.ఈ ఆపరేషన్‌లో నిందితుల నుండి మొత్తం 6 పూర్తిస్థాయి నాటు తుపాకులు, 4 తూటాలు, పేలుడు పదార్థాలు, వివిధ రకాల తుపాకి తయారీ పరికరాలు, బేరల్ గొట్టాలు, ఒక వెల్డింగ్ మిషన్ మరియు ఒక మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చింతలపూడి సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయాన్ని జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా చట్టవ్యతిరేక ఆయుధాలను తయారు చేసినా, లేదా వాటిని వినియోగించినా ఏలూరు జిల్లా పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోరని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలి..

### ఏఐసిసి సి డబ్ల్యూ సి మెంబర్ వంశీ చందర్ రెడ్డి..

దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం

కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కూడా కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఏఐసిసి సి డబ్ల్యూ సి మెంబర్ వంశీ చందర్ రెడ్డి అన్నారు. శనివారము జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే,ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో పాటు పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి, ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు. మండల, గ్రామ,బూత్ కమిటీల ఏర్పాటు పురోగతిని సమీక్షిస్తూ,మిగిలిన ప్రాంతాల్లో కమిటీలను వేగవంతంగా పూర్తి చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ ప్రజా సంక్షేమ విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించి,కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు.చివరిగా జిల్లా కాంగ్రెస్ కమిటీని రాష్ట్రంలో ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని,పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ,రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో టీజీఎంఎఫ్ సి ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ,మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ,మూఢ ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్ ,వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,జిల్లా కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# వీడియో జర్నలిస్ట్ వర్ధన్ ఆత్మహత్య

### తన బలవన్మరణానికి కారకులు వీరేనంటూ సెల్ఫీ వీడియో

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై25 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన వీడియో జర్నలిస్ట్ ఉర్ల బాలకృష్ణ వర్ధన్ (36) హౌసింగ్ బోర్డులోని తన ఇంటిలో ఉరి వేసుకుని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు తన మరణానికి తమ్మిశెట్టి రంగ సురేష్ మరియు దేవా శివ లే కారణమని వర్ధన్ సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేశాడు. మృతుని తండ్రి ఉర్ల రామచంద్ర వసంత లక్ష్మీ నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సెల్ఫీ వీడియో ఉన్న చారవాణిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన వివరాల ప్రకారం బాలకృష్ణ వర్ధన్ స్థానిక రచ్చ మీడియా (యూట్యూబ్) సంస్థలో కెమెరా పర్సన్ గా పనిచేస్తున్నాడు. రచ్చ మీడియా నిర్వాహకులు తమ్మిశెట్టి రంగ సురేష్, దేవ శివప్రసాద్ జీతం ఇవ్వకుండా వర్ధన్ తో విపరీతంగా పని చేయించుకుంటూ, ఉద్యోగ పరంగా దూషిస్తూ అవమానిస్తూ, కులంపేరుతో బూతులు తిడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో మృతుడు గత నెలలో అనారోగ్యానికి గురై, చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. నిందితులు అతడిని ఆకాశం ఆసుపత్రికి మార్చాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఆ ఆసుపత్రికి వచ్చిన నిందితులు, మృతునితో గొడవపడి, అతడు అడిగిన బాకీ జీతం ఇవ్వడానికి నిరాకరించి, అతడికి తీవ్ర మానసిక ఆందోళన కలిగించారు. వర్ధన్ తన వైద్య చికిత్స కోసం స్నేహితుల నుంచి ఆర్థిక సహాయం కోరగా, నిందితులు అతడిపై సోషల్ మీడియాలో అవమానకరమైన మరియు నిందా పూర్వకమైన పోస్టులు పెడుతూ, ఎవరూ అతనికి సహాయం చేయకుండా ప్రచారం చేశారు. దీనికి వర్ధన్ కూడా సోషల్ మీడియాలోనే వారికి సమాధానం ఇచ్చాడు. ఈ ఆత్మహత్య సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు మృతుని తల్లితండ్రులకు 9246661987 మొబైల్ నంబర్ నుంచి విడివిడిగా బెదిరింపు కాల్స్ వచ్చాయి. వారి కుమారుడు వర్ధన్ తగ్గకపోతే అతనిపై అబద్ధపు కేసులు పెడతామని బెదిరింపులకు దిగారు. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన వర్ధన్ ఆత్మహత్య చేసుకుంటానని తన తల్లి తండ్రుల దగ్గర వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మృతుడు తన తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి తన గదికి వెళ్ళాడు. శనివారం ఉదయం సుమారు 6 గంటలకు, మృతుడు తన గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు శాలువాతో ఉరివేసుకుని వేలాడు తుండటాన్ని తండ్రి గమనించి ఆసుపత్రికి తరలించేలోపే వర్ధన్ మృతి చెందాడు. వర్ధన్ తండ్రి ఉర్ల రామచంద్ర వసంత లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదులో ఈ వివరాలన్నీ పేర్కొన్నారు. వర్ధన్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న డీఎస్పీ రవిచంద్ర సంఘటన ప్రాంతానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి మొబైల్ ఫోన్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ఫీ వీడియోలో, తాను ఈ తీవ్ర నిర్ణయం




తీసుకోవడానికి తమ్మిశెట్టి రంగ సురేష్ మరియు దేవా శివ లే కారణమని వర్ధన్ పేర్కొన్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మహత్యకు ప్రేరేపించడం, కులం పేరుతో దూషించడం, వేధించడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై బి.శ్రీనివాస్ వివరించారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

26 ఆదివారం, జూలై 2026

5

www.prajaveekshanam.in

# ఆపదలో ఉన్న పేద కుటుంబానికి భరోసా.. రూ.4.66 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు!

### అత్యవసర వైద్యం కోసం ముందుకు వచ్చిన జనసేన నేతలు.. మానవత్వం చాటుకున్న స్థానిక శాసనసభ్యులు

**టీ నర్సాపురం, జూలై 25:(ప్రజా వీక్షణం)**

ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఓ నిరుపేద దళిత మహిళకు కూటమి ప్రభుత్వం మరియు పోలవరం నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అండగా నిలిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి అభయమిస్తూ ఏకంగా రూ. 4,66,000/- విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ వో సీ ) పత్రాలను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఏలూరు జిల్లా టీ నర్సాపురం గ్రామానికి చెందిన దళిత మహిళ తాళ్లూరి మల్లేశ్వరి (భర్త దుర్గారావు) ఇటీవల ఒక పాపకు జన్మనిచ్చారు. అయితే, ప్రసవం తర్వాత ఆమె తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అందించాల్సి ఉండగా, అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.ఈ విషయాన్ని స్థానికులు గమనించి జనసేన యూత్ లీడర్ పింగుల మధు దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన మధు.. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి పరిస్థితిని వివరించారు.విషయం తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి, రూ.4,6 6,000/- విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) పత్రాలను బర్రింకల పాడు క్యాంపు కార్యాలయంలో మల్లేశ్వరి కుటుంబ సభ్యుల చేతికి అందజేసి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. "ప్రజలే నా కుటుంబం, ప్రజా సేవే నా ధ్యేయం" అనే నినాదంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తమ ఆపద సమయంలో ప్రత్యక్ష దైవలా నిలిచి ఆదుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.."కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి.. అదే నా ఆకాంక్ష, అదే నా సేవా మార్గం." అని అన్నారు. అలాగే మెరుగైన వైద్యం అందించి మల్లేశ్వరి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సేవే పరమావధిగా భావించే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గతంలోనూ ఎంతోమంది పేదలకు వైద్య మరియు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో టి. నర్సాపురం మండల జనసేన నాయకులు చింతలపూడి నవీన్, గండిగూడెం గ్రామ పెద్ద కొరివి శేషారావు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# చందోలు ముస్లిం పాత స్మశాన వాటికలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### నవతరం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం

**బాపట్ల : జూలై 25 ( ప్రజా వీక్షణం )**



బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో ఉన్న ముస్లిం పాత స్మశాన వాటికలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం కోరారు. సుమా రు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ముస్లిం స్మశాన వాటికను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.అక్రమ ఇసుక తవ్వకాల వల్ల స్మశాన వాటికకు నష్టం వాటిల్లుతోందని తెలిపారు.ఈ చారి త్రక స్థలాన్ని కాపాడేందుకు ఉన్నతా ధికారులు వెంటనే జోక్యం చేసుకుని అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నవతరం పార్టీ తరఫున డిమాండ్ చేస్తు న్నామన్నారు.

# తొలి ఏకాదశి వేళ చిన్న వెంకన్న సన్నిధిలో గడ్డమణుగు, కరాటం సాయి ప్రత్యేక పూజలు

**జీలుగుమిల్లి, జూలై 25:(ప్రజా వీక్షణం)**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ద్వారకాతిరుమల చిన్న వెంకన్న స్వామివారిని జనసేన జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులైన గడ్డమణుగు రవికుమా ర్,అలాగే జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకు న్నారు. స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుని, అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదా లు పొందారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... తొలి ఏకాదశి రోజున వేలాది మంది భక్తులతో కలిసి చిన్న వెంకన్నను దర్శించుకోవడం జీవితంలో మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా నిలిచిందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు అలాగే పోలవరం నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.మరి ముఖ్యంగా రైతన్నలకు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రార్థించారు.యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిం చాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు వెల్లడించారు.ఈ ఏకాదశి పర్వ దినం సందర్భంగా సుమారు 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు.



# తొలి ఏకాదశి సందర్బంగా పండు,తాంబులం,గిఫ్ట్ లు అందజేత

**బాపట్ల : జూలై 25 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలోని ఎస్టీ కాలనీలో శనివారం సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని తొలి ఏకాదశి సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి,పండు,తాంబులం,పేలాల పిండి మరియు గిఫ్ట్ లను అందజేశారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ...ఏడాది పొడవునా జరుపుకునే అన్ని పండుగల్లో ఆది పండుగ తొలి ఏకాదశి అని తెలియజేశారు.



# వచ్చే జూలై నాటికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం..



### దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర జులై 25 ప్రజా వి క్షణం**

వచ్చే జూలై నాటికి ఎలివే టెడ్ కారిడా ర్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని చిన్న చింతకుంట మండల పరిధిలో పేదల తిరుపతి కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను ఆర్అ బి ఈ ఎన్ సి బి.వి రావు , ఎస్ ఇ రాజేందర్ , తదితర అధికారులతో కలిసి పరిశీలించి, అనంతరం దేవస్థానం వద్ద ఏకాదశి సందర్భంగా నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకున్నరు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధి పై దృష్టి పెట్టి, భక్తుల సౌకర్యార్థం బ్రిడ్జ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగిన వెంటనే ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణం కోసం 110 కోట్లు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు.కారిడార్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నేడు ఆర్ అ బి ఇ ఎన్ సి బి.వి రావు , ఎస్ ఈ రాజేందర్, తదితర అధికారులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించామని, అధికారులు శరవేగంగా పనులు పూర్తి చేయాలన్న కృత నిశ్చయం తో పనిచేస్తున్నారని ఆయన అన్నారు.ఈ బ్రహ్మోత్సవాల నాటికి టెంపుల్ పై వచ్చే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తవుతుందని, వచ్చే జూలై నాటికి ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తవుతాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ ను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# హమాలి మరియు మిల్ వర్కర్స్ ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టంకై సంక్షేమ బోర్డు ఏర్పాటుకు పోరాడుదాం..

**దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం**



హమాలి మరియు మిల్ వర్కర్స్ ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టం కై సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం పోరాడుదాం అని యూనియన్ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం కొత్త గంజి నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటది కనుక ఈ ర్యాలీని జయప్రదం చేయాలని నాయకులు శనివార కోరారు.మహ బూబ్నగర్ జిల్లా కేంద్రంలో హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం కొత్త గంజి నుంచి తెలంగాణ చాలా సరుకు ర్యాలీ ఉంటుంది కావున ఈ ర్యాలీని జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ అమ్మాయిలకు నేటి వరకు ఎటువంటి సమగ్రమైన చట్టం తీసుకురాలేకపోవడం ప్రభుత్వాలు విఫలమయ్యాయి కనీసం వాళ్ళ భార్య పిల్లలకు సంక్షేమ పథకాల కోసం లేబర్ కార్డు మాదిరిగా ప్రతి ఒక్కరికి హమాలీలకు గుర్తింపు కార్డు సంక్షేమ బోర్డు ద్వారా కార్డు మంజూరు చేసి ఈఎస్ఐ పిఎఫ్ వైద్య సదుపాయాలు ప్రమాదలకు నష్టపరిహారం గ్రాజిటీ బోనస్ వర్తించే విధంగా చట్టం తీసుకురావాలని పని హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇందులో కౌకుంట్ల గోదాం హమాలీల సమావేశంలో దేవీలాల్. టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ,మండల ఇంచార్జ్ గా ఆరమళ్ళ అరుంధతి రాజు

బాపట్ల : జూలై 25 ( ప్రజా వీక్షణం )

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ మరియు మండల ఇంచార్జ్ గా ఆరమళ్ళ అరుంధతి రాజును ఆ పార్టీ అధ్యక్షులు,దళాధిపతి విజయ్ కుమార్ మాజీ ఐఏఎస్ నియమించారు.ఈ సందర్భంగా బాపట్ల పట్టణం మరియు మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని విజయ్ కుమార్ సూచించారు.ఈ సందర్భంగా అరుంధతి రాజు మాట్లాడుతూ.....లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణం మరియు మండలం ఇంచార్జ్ గా నియమించిన పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,బాపట్ల జిల్లా కన్వీనర్ సుభాష్ దినకర్ లకు ధన్యవాదములు తెలియజేశారు.రాబోయే రోజుల్లో బాపట్ల పట్టణం మరియు మండలంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.



# స్నేహితుల మధ్య ఘనంగా మాజీ వార్డ్ సభ్యుడు ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

దేవరకద్ర జూలై 25 ప్రజావిక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో మాజీ వార్డు సభ్యుడు డబ్బా ప్రభాకర్ జన్మదిన వేడుకలు శనివారం పాన్ షాప్ వద్ద ఆషాడ సుద్ద తొలి ఏకాదశి సందర్భంగా స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తాను స్నేహితుల మధ్య జరిగిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది అని ఆయన అన్నారు. జన్మదినం సందర్భంగా ఆయనకు స్నేహితులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య,వెంకట్ రాములు, రామోజీ, రాజారామ్, వెంకటయ్య, సలీం, తదితరులు పాల్గొన్నారు.




# రైతు బాంధవుడు వీరారెడ్డి..

దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం

ప్రజా సంక్షేమము రైతుల అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే కె వీరారెడ్డి జయంతి సందర్భంగా శనివారం అతని సమాధి వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చందు గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన చేసిన ఆశయాలే మాకు స్ఫూర్తి వారి సేవలే మాకు మార్గదర్శకమని ఆయన అన్నారు. ఆయన చేసిన సేవలు ఇంకా ప్రజలు రైతులు మరువలేకపోతున్నారని ఆయన అన్నారు.



# పొగాకు ధరల పేరుతో శవ రాజకీయాలు: వైస్సార్సీపీ, సాక్షి ప్రచారంపై తీవ్ర నిరసన

**మూడో స్టెంట్ వేసే సమయంలోనే రైతు మృతిలి : అనారోగ్య మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ కూటమి నేతల మండిపాటు**

**పాల వెంకటేశ్వరరావు మృతిని రాజకీయ లబ్ధికే వాడుకుంటున్నారన్న కూటమి నాయకులు**

బుట్టాయిగూడెం,జులై 25:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రం లోని ముప్పినవారిగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు పాల వెంకటేశ్వరరావు (65) మరణంపై చెలరేగిన వివాదం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. గుండె సంబంధిత శస్త్రచికిత్స సమయంలో మృతి చెందిన ఆ రైతు మరణాన్ని.. వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్నట్లు వైసీపీ పార్టీ, సాక్షి పత్రిక ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవమని కూటమి నాయ కులు తీవ్రంగా ఖండించారు .పాల వెంకటేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గతంలోనే రెండు స్టెంట్లు వేయించుకున్నారని స్పష్టం చేశారు. తాజాగా మూడో స్టెంట్ వేసే వైద్య ప్రక్రియలో చికిత్స పొందుతూ ఆయన మరణించారని వెల్లడించారు. ఇటువంటి సహజ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఆత్మహత్యగా వక్రీకరించి ప్రచారం చేయడం శవ రాజకీయాలకు పరాకాష్ట అని వారు మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ సారా ఘటనలో ఏకంగా 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయినా, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గానీ, ఆ పార్టీ నాయకులు గానీ కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించిన దాఖలాలు లేవని నాయకులు గుర్తుచేశారు.



అటువంటి చరిత్ర ఉన్న వారు, ఇప్పుడు అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి మరణాన్ని వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర అంశానికి ముడిపెట్టి ఆత్మహత్యగా చిత్రీకరించడం అత్యంత బాధ్యతారాహిత్యమని, ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రపూరిత చర్య అని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగంగా సాగుతుండటాన్ని జీర్ణించుకోలేకనే వైస్సార్సీపీ ఇలాంటి అసత్య ప్రచారాలకు, కుట్రలకు పాల్పడుతోందని కూటమి నేతలు ఆరోపించారు.

# పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా ‘ఆజీవిక’ యూనిట్ల పంపిణీ





**గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

జీలుగుమిల్లి, జూలై 25 (ప్రజా వీక్షణం):

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు మరియు మహిళలకు స్వయం ఉపాధిని ప్రోత్సహించి, స్థిరమైన ఆదాయ వనరులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. జీలుగుమిల్లి తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం ముందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ‘ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆజీవిక యూనిట్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. పేద కుటుంబాల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, తద్వారా తమ కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి, ఐటీడీఏ పీవో రాముల నాయక్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, డీఆర్డీఏ అదనపు పీడీ అనిత, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు (డీపీఎంలు), జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ఏడు మండలాల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.అలాగే జీలుగుమిల్లి టీడీపీ అధ్యక్షులు సుంకవల్లి



సాయి, జనసేన మండల నాయకులు బండారు అనిల్, రూప సత్యనారాయణ, శాఖమూడి సాయి, రాయి సుబ్బారావు, గారపాటి శ్రీను, సిరిబత్తుల స్వామి, గణేష్, మందపాటి సూర్య, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, భీమారెడ్డి, గద్దె సుబ్రమణ్యం, పద్దం వెంకటకృష్ణ, దేవుడు శ్రీను, కొప్పుల శ్రీకాంత్, జట్ల సత్యనారాయణ, చింతలపూడి నవీన్, బరగడ తరుణ్, ఊకే సాయి కిరణ్, ఉండవల్లి అరుణ్ కుమార్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మణుగూరులో గాన సరస్వతి ఎస్. జానకి స్మృతిలో ‘స్వర నీరాజనం’ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ( ప్రజా వీక్షణం ) జూలై : 25

మణుగూరులో బహుభాషా గాయని, గాన సరస్వతి ఎస్. జానకమ్మ స్మృతిని పురస్కరించుకుని ఈ నెల 26 జూలై 2026 (ఆదివారం) ప్రత్యేక సంగీత కార్యక్ర మం నిర్వహించనున్నట్లు జ్యోతి ఈవెంట్స్ నిర్వాహకురాలు, తెలుగు మరియు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత గాయ ని పూజారి జ్యోతి తెలిపారు.మొల్ల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేణు రెస్టారెం ట్ మినీ ఫంక్షన్ హాల్, మణుగూ రులో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది గాయ నీ గాయకులు పాల్గొని ఎస్. జానకమ్మ ఆలపించిన చిరస్మరణీయ గీతాలతో “స్వర నీరాజనం” అర్పించను న్నారు.ఈ సందర్భంగా పట్టణ ప్రముఖు లు, మీడియా ప్రతినిధులు, కళాభిమానులు, గాయనీ గాయకులు, సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూజారి జ్యోతి ఆహ్వానించారు. ఈ సంగీత నివాళి కార్యక్రమంలో అందరూ పాల్గొని గాన సరస్వతి ఎస్. జానకమ్మకు ఘనంగా నివాళులర్పించాలని ఆమె కోరారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
26 ఆదివారం, జులై 2026
7
www.prajaveekshanam.in

# ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా దొబ్బలి ఆంజనేయులు ఎన్నిక..

దేవరకద్ర జులై 25 ప్రజా విక్షణం

మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర గ్రామానికి చెందిన మాజీ చైర్మన్ దొబ్బలి అంజనేయులు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా శనివారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధనే ఎం ఆర్ పి ఎస్ ఉద్యమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో ఉద్యమ విజయానికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.




# బోనాల పండుగకు ముస్తాబ్ అవుతున్న బొడ్రాయి..

దేవరకద్ర జులై 25 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వచ్చేనెల 4న బోనాల పండుగ సందర్భంగా 11వ వార్డ్ వద్ద రైల్వే స్టేషన్ కు వెళ్లేదారిలో పండుగకు బొడ్రాయి ముస్తాబ్ అవుతున్నది. పండుగను అందరం కూడా శాంతియుతంగా జరుపుకోవాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు.



# ఇళ్ల వద్ద మొరం ఏర్పాటు..

దేవరకద్ర జూలై 25 ప్రజా విక్షణం

ఇటీవల కురిసిన వర్షాలకు నాలుగో వార్డ్ లో ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉండడంతో ఇలా ఉంటే వెళ్ళేది ఎలాగ అనే వార్త ఇటీవల ప్రజా విక్షణం లో దినపత్రికలో రావడం జరిగింది. ఈ వార్తకు స్పందిస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, శనివారం మొరం వేయించారు. ప్రజలకు ఎటువం టి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆయన స్వయంగా దగ్గర ఉండి పోచమ్మ దేవాలయం వద్ద వివిధ వాడలో వేయించి శుభ్రం చేయించారు.



# పట్లకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

బాపట్ల : జూలై 25 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్డులో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాల డాక్టర్ బి.వి.నాథ్ ఆడిటోరియం నందు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు నిర్వహించే 58వ వార్షిక స్నాతకోత్సవం (కాన్వొకేషన్) కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ కి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు శాలువాతో సన్మానించి,మొక్కను అందజేసి స్వాగతం పలికారు.



# బ్రహ్మోస్ కోసం భూముల ను పరిశీలించిన ఆర్డిఓ నవీన్..

దేవరకద్ర జులై 25ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని చౌదర్పల్లి బసవయ పల్లి, జినుగురాల, శివారులో బ్రహ్మోస్ క్షిపణి తయారు కేంద్రం కోసం భూముల సేకరణ చేస్తున్నట్లు ఆర్డీవో నవీన్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బసవ య పల్లి, జీనుగు రాల, మధ్యలో ఉన్న భూములను ఆయన పరిశీలించారు. ఈ భూములకు సంబంధించి అక్కడ ఉన్న సర్వే అధికారులతో చర్చించారు. దీనికోసము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని ఏర్పాటు కూడా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని కోసము అధికారులు నాయకులు పూర్తిగా సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట తాహ సిల్దార్ మహ్మద్ హర్షద్, ఉప తాసిల్దార్ దీపిక, ఆర్ ఐ లు శరత్ నాయక్, శశికళ, వివిధగ్రామాలకు చెందిన సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.




# రాము టిఫిన్ అదుర్స్.. సినీ నటి రజిత..

దేవరకద్రజులై 25 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన రాము టిఫిన్ సెంటర్లో టిఫిన్ చాలా మంచిగా ఉన్నాయని అందుకు రాము టిఫిన్ అదుర్స్ అని ప్రముఖ సినీ నటి రజిత అన్నారు. శనివారము ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా మంత్రాలయం వైపు వెళు తుండగా మార్గమధ్యలో ఉన్న దేవరకద్రలో రాము టిఫిన్ సెంటర్ వద్ద ఆగినది. అక్కడ ఆమె టిఫిన్ చేసి మీ టిఫిన్ సెంటర్లో టిఫిన్ చాలా మంచిగా ఉన్నాయని ఆమె కితాబ్ఇచ్చారు. సినీనటి రజితతో రాము సెల్ఫీ ఫోటో దిగారు.



# పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి:

## ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఉండవల్లి జులై 25(ప్రజా వీక్షణం):

శనివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, పునరావాసం మరియు పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్ ) కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సీఎంను కోరారు. ప్రాజెక్టు నిర్వాసితులు పడుతున్న ఇబ్బందిని వివరించి, వారికి త్వరితగతిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే లింక్ రోడ్ల అభివృద్ధికి తక్షణమే పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.పోలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అభ్యర్థించారు.



# బాపట్లలో ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

బాపట్ల : జూలై 25 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎంఈఓ కార్యాలయం ప్రక్కన శనివారం తొలి ఏకాదశి మరియు శ్రీ శ్రీ ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ బాపట్ల ప్రెసిడెంట్ దేవరకొండ రాము ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బాపట్ల తాహశీల్దార్ ఎస్.కె.సలీమా ఏకలవ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఏకలవ్య చేసిన త్యాగం గురుదక్షిణగా ద్రోణాచార్యులకి బ్రోటిన వ్రేలు అర్పించటం జరిగిందన్నారు. నీతికి నిజాయితీకి గొప్ప మనసు ఉన్న వ్యక్తి ఏకలవ్యుడన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాపట్ల జిల్లా చైర్మన్ నారాయణ భట్టు, శ్రీమన్నారాయణ,భావపురి ఎడ్యుకేషనల్ సోసైటీ చైర్మన్ ఆవుల వెంకటేశ్వరరావు,జిల్లా ట్రైబల్ డిపార్ట్మెంట్, మరియు రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది, టీచర్స్,న్యాయవాదులు సాంబశివరావు,ప్రసాదరావు, జోషి,శ్రీనివాసరావు,రత్తయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# పంటలపై రైతులకు మూడు రకాల అవగాహన..

దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం ఏపీడిఓ రేణుక, సందర్శించి గ్రామ మహిళలకు రైతులకు నీటి వనరు పారంపండు తావూకొనుటకు(3) మూడు రకాల గురించి అవగాహన కల్పించి మహిళలకు కోళ్ల పెంపకం, గొరేపొట్టెల పేపంకం, పశువుల పెంపకం, ఎలక్ట్రిక్ స్కూటర్, ఆటో, ఇల్లు రిపేర్, వివిధ రకాల లోన్ శ్రీనిధి మరియు బ్యాంక్ లీకేజీ లోన్ల గురించి మరియు జలసిరి , తడి పొడి చెత్త గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ,ఉప సర్పంచ్, వివో ఏ, సీసీ, పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేట్, మహిళలు రైతులు పాల్గొన్నారు.




# అన్నసమారాదనకు రూ 10 వేలు అందజేసిన వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలంలోని పెంటపాడు గ్రామంలో కొలువైన పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న అన్న సమారాధన కార్యక్రమానికి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు రూ 10 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి సూరిబాబు, కొవ్వూరు విజయభాస్కర్ రెడ్డి, బర్ల జయబాబు, కర్రీ వరహాలు రెడ్డి, కర్రీ శివారెడ్డి, మారంపూడి ఏసు, ఉండ్రాజవరపు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు జిల్లాలో విజయవంతంగా 'ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026' సర్వే!

### రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏలూరు జిల్లా -- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, జూలై 25:(ప్రజా వీక్షణం)**

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమం ఏలూరు జిల్లాలో అత్యంత విజయవంతమైంది. జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శనివారం వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటి సర్వేను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోనే ఏలూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో రాజకీయ పార్టీలు, ఎన్నికల యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అభినందనీయమని, భవిష్యత్తులోనూ ఇదే సహకారం అందించి జిల్లాను ఆదర్శంగా నిలపాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలపై కలెక్టర్ స్పందించి వాటిని నివృత్తి చేశారు. అనంతరం జిల్లాలోని ఓటర్ల వివరాలను వెల్లడిస్తూ... ఏలూరు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 16,44,193 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో పురుష ఓటర్లు 8,01,955 మంది, మహిళా ఓటర్లు 8,42,110 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 128 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,744 పోలింగ్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నియోజకవర్గాల వారీగా ఉంగుటూరు (63)లో 2,07,346, దెందులూరు (64)లో 2,25,615, ఏలూరు (65)లో 2,34,948, పోలవరం (67)లో 2,55,122, చింతలపూడి (68)లో 2,74,003, నూజివీడు (70)లో 2,40,581, మరియు కైకలూరు (73)లో 2,06,578 చొప్పున ఓటర్లు ఉన్నారని వివరించారు. ఇదే సందర్భంగా ప్రత్యేక విస్తృత సవరణ ఎస్ ఐ ఆర్ సవరించిన షెడ్యూల్‌ను కలెక్టర్ వెల్లడించారు. జూన్ 15 నుండి జూలై 24 వరకు బీఎల్వోల ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు.



తదుపరి షెడ్యూల్ ప్రకారం జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని పేర్కొన్నారు. అలాగే జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలు దాఖలు చేసేందుకు కాలవ్యవధి ఉంటుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు దీనిని పరిశీలించుకోవాలని సూచించారు. జూలై 31 నుండి సెప్టెంబర్ 28 వరకు నోటీసు దశతో పాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారాలు జరుగుతాయని, అక్టోబర్ 3, 2026న తుది ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఎలక్షన్ కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపర్డెంటు వై.వి. లక్ష్మీకుమారిలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.రామ మోహన్ రావు (ఐఎన్‌సీ), వి.స్టాన్లీబాబు, ఎల్.వి. సుభాష్ (వైయస్సార్సీపీ), యం.వెంకట నాగరాజు (జనసేన), ఏ.రతన్ కాంత్ (బీఎస్పీ), యస్.అచ్యుత బాబు (టీడీపీ), కె.శ్రీనివాసు, డి.యన్.వి.డి. ప్రసాదు (సీపీఐ-ఎం), నెరుసు నెలరాజ (బీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ సెంటర్ ప్రారంభం

### ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి: చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం జులై 25(ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచే దిశగా శనివా రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమా వేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈ సమావే శానికి అధ్యక్షత వహించారు .ఆసు పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కోవిడ్ సెంటర్‌ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా, పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న స్థానిక టీడీపీ నాయకుడు బండారు వెంకటరావును నేరుగా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ధైర్యం, నమ్మకం, భరోసా కలిగేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని పిలుపుని చ్చారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ నిల్వల ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీశారు .నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆసుపత్రి సూపరింటెం డెంట్ వజ్రకిర ణ్‌కు పలు కీలక సూచనలు చేస్తూ.. ఆసుపత్రికి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. రోగుల భద్రత కోసం ఆసుపత్రిలో ఉన్న అవుట్ పోస్ట్ పోలీసింగ్ నిరంతరం సమర్థవంతంగా పనిచేసేలా ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి తక్షణమే అవసరమైన నూతన పరికరాలను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు తగిన లేఖ రాస్తామని తెలిపారు. అంతేకాకుండా, ఆసుపత్రి ప్రాంగణంలో పెద్ద ఎత్తున చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.




# జంగారెడ్డిగూడెంలో వైభవంగా గోకుల తిరుమల పారిజాత గిరి





### మహాగిరి ప్రదక్షిణ పోటెత్తిన జన సముద్రంలిలి మార్మోగిన గోవింద నామస్మరణ

### తొలి ఏకాదశి, శనివారం పర్వదినాన ప్రత్యేక పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం

**జంగారెడ్డిగూడెం జులై 25(ప్రజా వీక్షణం)**

గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో తొలి ఏకాదశి మరియు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహాగిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా, జనసంద్రం నడుమ కన్నులపండువగా సాగింది. జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఉన్న ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల నడుమ కొలువుదీరిన శ్రీవారికి భక్తులు నీరాజనాలు పలికారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవ, తోమాల సేవ, ఆరాధన, తీర్థ ప్రసాద గోష్టి ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు విశేష అలంకరణలో శ్రీవారు దర్శనమిచ్చారు. ఉదయం 8:44 గంటలకు వార్షికోత్సవ మహాగిరి ప్రదక్షిణ అట్టహాసంగా ప్రారంభమైంది. ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందన, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు, అర్చకులు, ఆచార్యుల సమక్షంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని పల్లకి సేవతో గిరిప్రదక్షిణ కనులపండువగా సాగింది. తొలి మార్గంలోని భూహాస్వామి వద్ద ప్రారంభమైన ఈ ప్రదక్షిణలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణ చేశారు. కోలాటాలు, మేళతాళాలతో ఏడుకొండలు మార్మోగాయి. గిరిప్రదక్షిణ సందర్భంగా స్వామివారిపై వంద కేజీల గులాబీ పూల వర్షాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా కురిపించారు. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించిన భక్తులు పులకించిపోయారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు మరియు ఆలయ ఈవో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందన గారు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. విద్యా వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో భక్తుల కోసం 8 ఉచిత బస్సులు, 4 ఆటోల ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, స్థానిక ఆసుపత్రి సిబ్బంది స్వచ్ఛంద మెడికల్ క్యాంప్‌తో పాటు 108 సేవలను అందుబాటులో ఉంచారు. అలాగే మార్గమధ్యంలో వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం ఉచితంగా అందజేశారు. ఆలయ గార్డెన్‌లో సుమారు 15,000 మందికి పైగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ ఛైర్మన్ పేరిచెర్ల జగపతి రాజు, గొట్టుముక్కల భాస్కరరాజు, వాసవి సాయి నగేష్, ధార రవి, జె.ఆర్.జి. కిరాణా మరియు



కూరగాయల వర్తక సంఘాలు, సాయి స్మృతి హాస్పిటల్ యాజమాన్యం ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. ఈ పూజా కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ అల్లూరు రామకృష్ణ, అన్నప్రగడ వీర రాఘవరావు, కొప్పుల నాగ సురేంద్ర, కన్నా కృష్ణ, ఆరేపల్లి నాని, మడ్డి ప్రసాద్, దండు భవాని, ఒడిగళ్ళ కుమారి, దివ్య ప్రసన్న, ముప్పిడి భానుతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అబ్బిన దత్తాత్రేయ, రాజన్న, పండు, దండి ధనరాజు, పరిమి సత్తిపండు, మహంకాళి రామ్మోహన్ రావు, ఇళ్ల రామ్మోహన్ రావు, రెడ్డి రంగా ప్రసాద్, బొట్ట రామారావు, కానూరి శ్రీనివాస్ తదితరులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొని శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నట్లు ఈవో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందన తెలిపారు.

# జంగారెడ్డిగూడెంలో ఆగస్టు 2న భారీ జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ

### విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

**జంగారెడ్డిగూడెం / అమరావతి:జులై 25(ప్రజా వీక్షణం)**

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 150వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఆగస్టు 2వ తేదీన నిర్వహించబోతున్న రెండు కిలోమీటర్ల భారీ జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీని అత్యంత విజయవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ మరియు పౌర సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ చారిత్ర క కార్యక్రమానికి సంబంధి ంచిన అధికారిక గోడపత్రికను అమరా వతి లోని సచివాలయంలో మంత్రి తన చాంబర్ వద్ద ఘనంగా ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, జిల్లాలోనే అతిపెద్ద జాతీయ జెండా ప్రదర్శనగా ఈ కార్యక్రమం నిలవబో తోందని తెలిపారు. జంగారెడ్డిగూడెం ప్రాంతానికే కాకుండా ఏలూరు జిల్లా మొత్తానికీ గర్వకారణంగా నిలిచే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావు లు, పౌరులు మరియు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ భారీ ర్యాలీకి సంబంధించిన వివరాలను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు వెల్లడిస్తూ.. ఆగస్టు 2వ తేదీ ఉదయం 8:00 గంటలకు జంగారెడ్డి గూడెం బస్టాండ్ నుండి ప్రారంభమై, అశ్వరావుపేట రోడ్డులోని బాయ్స్ హై స్కూల్ వరకు ఈ ర్యాలీ కొనసాగు తుందని తెలిపారు. అంతేకాకుండా, దీనికి ముందస్తుగా జూలై 29వ తేదీ ఉదయం 6:00 గంటలకే పింగళి వెంకయ్య గారి సేవలను స్మరిస్తూ ప్రత్యేకంగా ఒక మారథాన్ కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజే శారు. ఈ విశేష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా కూటమి నాయకులందరూ కలిసి మంత్రి కొలుసు పార్థసారధిని స్వయంగా ఆ హ్వానించారు. కూటమి నాయకుల ఆహ్వానాన్ని మన్నించిన మంత్రి, ఇంతటి అద్భుతమైన దేశభక్తి కార్యక్ర మానికి కచ్చితంగా వస్తానని సానుకూ లంగా స్పందించినట్లు ప్రముఖ విద్యావేత్త దాకారపు కృష్ణ వెల్లడించా రు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్ర మంలో జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్ర, జెడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, మద్ది ఆంజనే య స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ, జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి బొబ్బర రాజుపాల్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల మాధవరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఆకుల రాకేష్, పట్టణ బిజెపి అధ్యక్షుడు సుధాకర్, తూటికుంట రాము, సింహాద్రి మొబైల్స్ రాంబాబు, నలకాని చందు, యాతం సుధీర్, ప్రసాద్, పవన్, గోవాడ సత్యనారాయణ, రొంపల్లి శ్రీను, కర్పూరం వెంకన్న బాబు, ఆకుల సురేష్, సోల్సా రవి తదితరులు పాల్గొన్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

26 ఆదివారం, జులై 2026

9

www.prajaveekshanam.in

# కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కార్యకర్తల వెంటే ఉంటుంది:

## మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్

## ఏలూరు జిల్లాలో టీడీపీ కార్యకర్తల పరామర్శ

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలకు శీలం సాయి వినయ్ భరోసా

వీరభద్రవరం జులై 25:(ప్రజా వీక్షణం)

టీడీపీ పార్టీ కార్యకర్తలే తమ బలం అని, కష్టకాలంలో కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ స్పష్టం చేశారు.ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, వెలగపాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటికి చేరుకున్న టీడీపీ కార్యకర్త దూదిపాల నాగేంద్ర మరియు సాయిల శ్రీను కుమారుడు సాయిల రాంబాబులను ఆయన శనివారం స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఏ ఆపద వచ్చినా, వైద్యపరమైన సహాయం కావాలన్నా పార్టీ నాయకులు, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ జోనుబోయిన భాషా, మాజీ సర్పంచ్ నైనారపు జలపాలు, ప్రముఖులు గుడిదల పెంటయ్య, జోనుబోయిన శివాజీ తదితర స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెంలో వైభవంగా తొలి ఏకాదశి మహాగిరి ప్రదర్శన

## భక్తులకు ఘనంగా ఉచిత మజ్జిగ వితరణ!

జంగారెడ్డిగూడెం:జులై 25(ప్రజా వీక్షణం)

పవిత్ర తొలి ఏకాదశి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి పారిజాత గిరి తొలి ఏకాదశి మహాగిరి ప్రదర్శన వేడుకలు జంగారెడ్డిగూడెంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని గిరి ప్రదర్శనకు విచ్చేసిన వేలాది మంది భక్తులకు స్వామివారి ఆశీస్సులు లభించాయి.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం జంగారెడ్డిగూడెం సొసైటీ చైర్మన్ మానికల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో సుమారు 7,000 మంది భక్తులకు ఉచిత చల్లటి మజ్జిగను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రముఖులు పరిమి సత్తి పండు గారు ప్రారంభించారు. తొలి ఏకాదశి పర్వదినం కావడంతో వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులు గిరి ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొని, స్వామివారిని దర్శించుకుని తరించారు. ప్రదర్శనకు విచ్చేసిన భక్తులకు సొసైటీ ఆధ్వర్యంలో అందించిన ఈ మజ్జిగ వితరణ ఎంతో ఊరటనిచ్చిందని భక్తులు అభినందించారు.ఈ సేవా కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మానికల నాగేశ్వరరావుతో పాటు సొసైటీ సెక్రటరీ బోడ ఆనంద్, వారి సోదరులు కృష్ణ, కామేశ్వరరావు, మానికల సూర్యరావు, మానికల గంగాధర్, మానికల లోకేష్, అలాగే న్యాయవాది సూరిబాబు, వెంకటేశ్వరరావు, చిన్ని సుబ్బారావు, కాళ్ల పండు, కూకటి శివ, చిన్ని నాగేంద్ర, మల్లాది జ్యోతిష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# హసన్‌పర్తిలో ఘనంగా భీరన్న కామరాతి ఉత్సవాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 25 (ప్రజా వీక్షణం న్యూస్)

తొలి ఏకాదశి సందర్భంగా హసన్‌పర్తిలో గొల్ల కురుమ ల ఆరాధ్య దైవం శ్రీ భీరన్న కామరాతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషే కాలు, హారతులు నిర్వ హించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ లు బోనాలతో, భక్తులు ఊరేగింపులతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, గొల్ల కురుమ సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మన్నెంకొండలో ఘనంగా ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి వేడుకలు..

## గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయం..

దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం

తెలంగాణ రాష్ట్రంలోనే పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దైవ సన్నిధిలో శనివారము ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభాత సేవతో పాటు శనివారం రావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరినిలబడ్డారు.ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి తిథిని తొలి ఏకాదశిగ శయన ఏకాదశిగా జరుపుకుంటారని ఆలయ వంశపర్య ధర్మకర్త మధుసూదన్ రావు, తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం సందర్భంగా భక్తులకు ప్రత్యేక విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఇందులో భక్తులు పాల్గొన్నారు. భక్తుల సందడితో కిటకిటలాడిపోయింది.



అలాగే మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో, స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.





# తొలి ఏకాదశి వేళ శాకాంబరి అవతారంలో జగదాంబ తల్లికి భక్తజనం నీరాజనం!





## - పండ్లు, కూరగాయలతో సర్వాంగసుందరంగా అమ్మవారి విశేష అలంకరణ

## - - పోటెత్తిన భక్తజనం.. వైభవంగా సారె సమర్పణ

- జీలుగుమిల్లి, జూలై 25:(ప్రజా వీక్షణం)

పవిత్ర తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలోని ప్రసిద్ధ శ్రీ జగదాంబ అమ్మవారు శాకాంబరి దేవిగా భక్తులకు అభయమిచ్చారు. తొలి ఏకాదశి వేడుకల్లో భాగంగా అమ్మవారిని రకరకాల తాజా పండ్లు, పోషక విలువలతో కూడిన కూరగాయలు, పచ్చని ఆకుకూరలు మరియు వివిధ రకాల ధాన్యాలతో అత్యంత మనోహరంగా అలంకరించారు.ప్రకృతి ప్రసాదించిన పంటలన్నింటినీ సమర్పిస్తూ దర్శనమిచ్చిన శాకాంబరి మాత దివ్యరూపం భక్తులను ఎంతగానో కట్టిపడేసింది. ఈ అద్భుత దృశ్యాన్ని తిలక్షించేందుకు ఉదయం నుంచే తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు.తొలి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, వేద మంత్రోచ్చారణల నడుమ మహామంగళహారతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, పిండివంటలతో కూడిన సారెను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి సారె సమర్పించడం ద్వారా ఇళ్లలో సిరిసంపదలు వర్ధిల్లుతాయని, కుటుంబ సభ్యులందరికీ ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు చేకూరుతా యని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. అమ్మవారి దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాల కొరత వెంటనే తీర్చాలి





## సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూలై 25 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై విస్తృత సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులు, వారి బంధువులు, వైద్య సిబ్బంది, సూపరింటెండెంట్‌తో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సర్వేలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి కుషణ్ రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, ఆనంద్ కుమార్, రాజేందర్, పీ. రాజేష్, మిట్టపెల్లి సుదర్శన్, గోమాస సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ, కాగజ్‌నగర్ ఆసుపత్రిని 2002లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి ఎచ్ సి) నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా, అనంతరం 2004లో 30 పడకల ఆసుపత్రి నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, దానికి అనుగుణంగా వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాలు పెంచలేదని అన్నారు.ఆసుపత్రిలో ఉండాల్సిన 20 మంది వైద్యుల స్థానంలో కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడంతో ఆపరేషన్ థియేటర్ పనిచేయడం లేదు. ఫలితంగా శస్త్రచికిత్సలు నిలిచిపోయి, సాధారణ వైద్య సేవలకు మాత్రమే పరిమితమవుతోంది.అలాగే స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సాంకేతిక సిబ్బంది తీవ్ర కొరత ఉందన్నారు. రోగులకు సరిపడా మంచినీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని గుర్తించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంతమంది సిబ్బందిని నియమించినప్పటికీ, అది సరిపడడం లేదన్నారు. రెండేళ్ల క్రితం ఏరియా ఆసుపత్రిగా ప్రకటించినా, ఇప్పటికీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయిలోనే సేవలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కొత్త భవనాల నిర్మాణం కూడా చాలా కాలంగా పెండింగ్‌లో ఉందన్నారు.రోజూ పెద్ద సంఖ్యలో ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్లు వస్తున్నప్పటికీ, వైద్య సిబ్బంది కొరత కారణంగా అత్యవసర చికిత్స అవసరమైన రోగులను జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు తరలించాల్సి వస్తోందని, దీనివల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఉన్న కుమురం భీమ్ జిల్లాలోని ఏకైక ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిపై కూడా అధిక పనిభారం పడుతోందన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంతో పాటు, ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.

GENERAL NEWS

26 ఆదివారం, జులై 2026

10

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం

దినపత్రిక

## ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 25 (ప్రజా వీక్షణం న్యూస్)

163జీ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి, గౌరెల్లి, చొక్కా రావు దేవాదుల లిఫ్ట్ ఇరి గేషన్ ప్రాజెక్టులకు సంబం ధించిన భూసేకరణ, పెండింగ్ పరిహారం చెల్లిం పులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించా రు. కలెక్టరేట్‌లో నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో రైతులకు సకాలంలో పరి హారం అందేలా చర్యలు తీసుకోవాలని, మిగిలిన భూసేకరణ ప్రక్రియను అన్ని శాఖలు సమన్వయం తో పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.



## భక్తి పారవశ్యంలో బీరన్న బోనాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 25 (ప్రజా వీక్షణం న్యూస్)

తొలి ఏకాదశి సందర్భంగా ఉర్సు కరీమాబాద్, రంగ సాయిపేట ప్రాంతాల్లో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు ఘనం గా నిర్వహించారు. మహిళ లు సంప్రదాయ బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని మొక్కులు చెల్లిం చారు. ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వేలాదిమంది భక్తులు దర్శించుకోగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తుతో ఏర్పాట్లు చేసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించారు.



## శివాలయంలో అఖండ భజన..

దేవరకద్ర జులై 25 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని శనివారం రాత్రి ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా శివాలయంలో అఖండ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శివానంద చారి, అర్చకులు నాగరాజు, నాగభూషణం, భజన మండలి బృందము తదితరులు పాల్గొన్నారు.




## శీలం వెంకటేశ్వరరావు ఆదేశాలు, శీలం సాయి వినయ్ చేతుల మీదుగా వెలగపాడులో ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ

### 60 మందికి కళ్లజోళ్ల అందజేత

టీ.నర్సాపురం జులై 25(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ.నర్సాపురం మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని వెలగపాడు మరియు వీరభద్రవరం గ్రామాలలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న సుమారు 60 మంది బాధితుల కోసం ప్రత్యేకంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, పరీక్షలు పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ తమ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలగపాడు, వీరభద్రవరం గ్రామాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న తమకు అండగా నిలిచి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు కళ్ళజోళ్ళు అందజేసిన నాయకులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాల పోలీసు కుటుంబాల విద్యార్థులకు ఉదారంగా స్కాలర్‌షిప్‌ల అందజేత !

### సంచలనం: 39 మంది విద్యార్థులకు రూ. 9,58,000 మెరిట్ మరియు మెడిటోరియస్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ఏలూరు జులై 25(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ పీ ఎస్ పోలీసు కుటుంబాల విద్యార్థులకు మెరిట్ మరియు మెడిటోరియస్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. పోలీసు కుటుంబాల భవిష్యత్తుకు భరోసానిస్తూ, వారి పిల్లల విద్యా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొత్తం 39 మంది విద్యార్థులకు రూ. 9,58,000 విలువైన స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేసి, ఉన్నత విద్యాభ్యాసంలో మరింత ముందుకు సాగాలని ఎస్పీ వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యే విజయానికి బాట అని, పోలీసు కుటుంబాల పిల్లలు యూపీ ఎస్ సీ , ఏపీపిఎస్ సీ , ఇంజినీరింగ్, వైద్య తదితర ఉన్నత రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పోలీసు కుటుంబాల సంక్షేమం, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం పట్ల పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలి

### --- చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పిలుపు

జంగారెడ్డిగూడెం జులై 25(ప్రజా వీక్షణం):



ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను విస్తృత స్థాయిలో, ప్రైవేట్ హాస్పిటళ్లకు దీటుగా అందించాలని చింతలపూడి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) రోషన్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఏలూరు జిల్లాలోని స్థానిక జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ పలు కీలక దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆయన వైద్యాధికారులను కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను మరింత పెంచే దిశగా త్వరలోనే డీఎంహెచ్‌వో మరియు డీసీహెచ్ఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా క్రమంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన హెచ్చరించారు.

## పల్లవి పాఠశాలలో ఘనంగా విద్యార్థి మండలి పదవీ స్వీకారోత్సవం

కూకట్ పల్లి: జూలై 25 (ప్రజా వీక్షణం)

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పల్లవి పాఠశాలలో కొత్తగా ఎన్నికైన విద్యార్థి మండలి పదవీ స్వీకార కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమం లాంఛనప్రాయంగా దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం పాఠశాల ప్రార్థన, అతిథులకు స్వాగతం, విద్యార్థి మండలి సభ్యుల పరిచయం వంటి కార్యక్రమాలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులు క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యత, సేవా భావంతో తమ విధులను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేసి పదవీ ప్రమాణం స్వీకరించారు. అనంతరం వారికి అధికారిక బ్యాడ్జీలు, శాష్‌లను అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ డోలా మల్లేష్, డైరెక్టర్ శ్రీ రవిచంద్ర, ప్రిన్సిపాల్ శ్రీమతి రాధిక ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ డోలా మల్లేష్ మాట్లాడుతూ, నిజమైన నాయకత్వం అనేది హోదాలో కాకుండా బాధ్యత, సేవాభావంలో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు నిజాయితీ, వినయం, అంకితభావంతో ముందుండి పాఠశాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. డైరెక్టర్ శ్రీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎన్నికైన విద్యార్థులు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, శ్రేష్ఠతను ప్రతి సందర్భంలో ప్రదర్శిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి రాధిక తన ప్రసంగంలో నాయకత్వం అంటే అధికారం కాదని, సేవ చేయడం, మంచి ఆదర్శాన్ని నెలకొల్పడం, పాఠశాల సమాజంలో సానుకూల మార్పుకు కారణం కావడమే నిజమైన నాయకత్వమని విద్యార్థులకు సూచించారు. ఆత్మవిశ్వాసం, కరుణ, జవాబుదారీతనంతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి మండలి సభ్యులు పాఠశాల విలువలను పరిరక్షిస్తూ, నిబద్ధత, నిజాయితీ, సేవా దృక్పథంతో ఈ విద్యా సంవత్సరం పొడవునా సమర్థవంతంగా నాయకత్వం వహిస్తారనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం కల్పించింది.




## ఏజెన్సీలో జ్వరాల పంజా.. దయనీయ స్థితిలో అంతర్వేదిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి!

### అదనపు బెడ్లు లేక, ఐరన్ మంచాలపైనే రోగులకు చికిత్స.. భయాందోళనలో గిరిజనులు

బుట్టాయిగూడెం జులై 25(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం అంతర్వేదిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుంది. కోర్సవారిగూడెం పంచాయతీ, అంతర్వేదిగూడెం పంచాయతీ గ్రామాలలో విష జ్వరాలు కోరలు చాస్తుండటంతో హాస్పిటల్ మొత్తం రోగులతో నిండిపోయింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అత్యంత ఘోరంగా ఉన్నాయి. ఆసుపత్రిలో రోగుల సంఖ్యకు సరిపడా వైద్య బెడ్స్ లేకపోవడంతో, సరైన సదుపాయాలు లేక రోగులను సాధారణ ఐరన్ మంచాలపై పడుకోబెట్టి చికిత్స అందిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జ్వరాల తీవ్రత పెరుగుతుంటే తగిన వైద్య సేవలు అందక ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ విపత్కర పరిస్థితులపై ఏలూరు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు (డి ఎమ్ హెచ్ వో ) వెంటనే స్పందించాలని కోరుతున్నారు. అంతర్వేదిగూడెం ఆసుపత్రికి అదనపు బెడ్స్, అవసరమైన మందులు, ప్రత్యేక వైద్య బృందాలను పంపి యుద్ధప్రాతిపదికన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని గిరిజనులు, స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. అధికారుల కళ్ళు తెరిపించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..

దేవరకద్ర జులై 25 ప్రజా విక్షణం

నీట్ పరీక్ష పేపర్ లిక్ కారణంగా అమరులైన విద్యార్థులకు సంతాపకంగా శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజు తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం నీట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా అమరులైన విద్యార్థులకు సంతాపంగా నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , మహబూబ్ నగర్ మేయర్ మమత శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ యం. సురేందర్ రెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆనంద్ కుమార్ గౌడ్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏపీ మిథున్ రెడ్డి , వినోద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సత్తూరి చంద్రకుమార్ గౌడ్ , వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## హెచ్ఐవీ నియంత్రణకు సమష్టిగా కృషి చేయాలి

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 25 (ప్రజా వీక్షణం న్యూస్)

మిషన్ ఎయిడ్స్ సురక్ష లక్ష్యానికి అనుగుణంగా 2027 డిసెంబర్ 1 నాటికి హెచ్ఐవీ/ఎయిడ్స్ నియం త్రణ సాధనకు జిల్లా ఎయి డ్స్ నియంత్రణ విభాగం, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో హెచ్ఐవీ పరీక్షలు విస్తృతంగా నిర్వ హించడం, హైరిస్క్ వర్గాల పై ప్రత్యేక దృష్టి, ఏఆర్టీ సేవ లు అందరికీ చేరేలా చర్య లు తీసుకోవాలని ఆదేశిం చారు. గర్భిణులకు 12 వారాల్లోపే హెచ్ఐవీ పరీ క్షలు నిర్వహించడం ద్వారా తల్లి నుంచి బిడ్డకు వైరస్ సంక్రమణను నివారించవ చ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య తెలిపారు.








# కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..

ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్-టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా “సూపర్ ఇంటర్నేషనల్ విండో” లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

## భారత్? చేతిలో జింబాబ్వేను చిత్తు 90 పరుగుల తేడాతో ఘన విజయం 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్

# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యామురి, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటిన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ‘న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)’ వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: “బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం.” అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. “ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేతిజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి.” అని పేర్కొన్నారు.ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. “గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.





# శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్

## రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!?

జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్టుల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్టుల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు.నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండుగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు ఓపెనర్లుగా ఎంపికవ్వనుండగా.. రిషభ్ పంత్ తిరిగి రానున్నాడు. ధ్రువ్ జురెల్‌ను అతనికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. ఈ జట్టును అధికారికంగా భారత సెలెక్షన్ కమిటీ మరో 24 గంటల్లోపు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉంది.

ప్రజావీక్షణం
దినపత్రిక

# అర్థవంతమైన పాత్రలుంటేనే చేస్తా: నిధి అగర్వాల్



సినిమాల్లో అవకాశాల కోసం తొందరపడడం లేదని నటి నిధి అగర్వాల్ అన్నారు. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' తర్వాత తమిళ సినిమా చేయలేదని, సరైన ప్రాజెక్ట్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు. మంచి దర్శకులతో అర్థవంతమైన పాత్రలు ఉన్న సినిమాలు చేయాలనుకుంటున్నాను. అలాంటి పాత్రలకు తమిళ ఇండస్ట్రీ సరైన చోటు. నా జీవితంలో దేనికీ నేను తొందరపడను. పెళ్లి విషయంలో కూడా అంతే. మంచి ప్రాజెక్ట్‌లు వస్తే.. సినిమాలు చేస్తాను. 'హరి హర వీరమల్లు, 'ది రాజా సాబ్' సినిమాల్లో స్టార్‌లతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ సినిమాలతో బిజీగా ఉన్నాను. దీంతో తమిళంలో నటించడం మిస్ అవుతున్నా. నాది చాలా సున్నితమైన మనస్తత్వం. అందుకే భావోద్వేగాలు ఎక్కువగా బయటపెట్టను. వృత్తిపరంగా బాగా కష్టపడతాను. ఇతర విషయాలకొస్తే అత్యంత సోమరిని. ప్రస్తుతం రెండు ప్రాజెక్టుల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఇంకా ఫైనల్ చేయలేదని నిధి తెలిపారు. ఇక, ప్రస్తుతం ఆమె 'మిరాయ్' పార్ట్-2, హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్'లో కనిపించనున్నారు.




## సక్సెస్ టాక్‌లో చెన్నై లవ్ స్టోరీ

టాలీవుడ్‌లో తాజాగా విడుదలైన ప్రేమకథా చిత్రాల్లో 'చెన్నై లవ్ స్టోరీ' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియా జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రవి నంబూరి దర్శకత్వం వహించారు. జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్ అందించిన కథతో తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు ముందే మంచి అంచనాలు ఏర్పరుచుకోగా, ప్రీమియర్ షోల నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను అందుకుంది. ముఖ్యంగా కిరణ్ అబ్బవరం నటన, శ్రీ గౌరీ ప్రియా సహజమైన అభినయం, భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని సినీ అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో విడుదలైన మొదటి రోజే 1.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం విశేషంగా మారింది. విడుదల రోజునే ఇంత భారీ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం సినిమా క్రేజ్‌ను ప్రతిబింబిస్తోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, నేపథ్య సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భావోద్వేగ సన్నివేశాలను మరింత బలంగా నిలబెట్టడంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. తొలి రోజు స్పందనను బట్టి చూస్తే, 'చెన్నై లవ్ స్టోరీ' కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్ మీట్ లో సిబ్బంది మాటలు హైలైట్‌గా నిలిచాయి. హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ, నిర్మాతలు ధీరజ్ మొగిల్నేని, ఎస్‌కేఎన్ తమ అనుభవాలను పంచుకుంటూ సినిమాపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ.. తన జీవితంలో ఇది ఎంతో ప్రత్యేకమైన విజయమని చెప్పారు. సినిమా విడుదలైనప్పటి నుంచి తన ఫోన్ నిరంతరం మోగుతూనే ఉందని, చాలామంది మీ అమ్మ ఉండి ఉంటే చాలా సంతోషించేదని చెబుతున్నారని వెల్లడించారు. అయితే తన అమ్మ ఎక్కడ ఉన్నా తన విజయాన్ని చూస్తూనే ఉంటుందని తాను నమ్ముతున్నానని ఆమె ఎమోషన్ అయ్యారు. ఒక తెలుగు అమ్మాయిగా కంటెంట్ ఉన్న పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు.నిర్మాత ధీరజ్ మొగిల్నేని మాట్లాడుతూ.. సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రాణం పోశాయని చెప్పారు. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం కూడా చిత్రానికి మరో బలమైందన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల మహిళలు సినిమాను విశేషంగా ఆదరిస్తున్నారని వెల్లడించారు. గౌరీ ప్రియ పాత్ర కోసం ప్రాణం పెట్టి నటించిందని, అందుకే ఇప్పుడు ఆమెకు అంతటి ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. హీరో కిరణ్ అబ్బవరాన్ని నిజమైన నిర్మాతల హీరోగా అభివర్ణిస్తూ, షూటింగ్ విషయంలో ఎప్పుడూ సహకరించారని వెల్లడించారు.




## హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ'

### ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని ఇన్‌స్టాలో పోస్ట్

నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ హంగులతో రూపుదిద్దుకుంటున్న సినిమా 'రామాయణ'. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. శుక్రవారం విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ చివరి నిమిషంలో వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని భావించి ట్రైలర్‌ని వాయిదా వేస్తున్నాం. హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ' ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని పేర్కొంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు నిర్మాత నమిత్ మల్హోత్రా. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అమెరికాలో జరుగుతోన్న శాన్ డియాగో కామిక్-కాన్ 2026 వేడుకల్లో చిత్రబృందం పాల్గొంది.ఈ సందర్భంగా వేడుకలో రణ్‌బీర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో అవకాశం వచ్చినప్పుడు నాలో చాలా భయం, సందేహం ఉండేవి. 'నేను ఇది చేయగలనా, నాకు అంత సామర్థ్యం ఉందా?' అనిపించేది. కానీ ఆ సందేహం చాలా త్వరగానే కృతజ్ఞతా భావంగా మారింది. ఇదొక వరం. జీవితంలో ఒక్కసారి మాత్రమే లభించే అవకాశం. తరతరాలుగా శ్రీరాముడు ఎంతో మందికి ఆత్మ రక్షకుడిగా ఉన్నారు. ధైర్యం, కరుణ, క్షమ, ధర్మం లాంటి వాటికి ఆయన ప్రతీకగా నిలుస్తారు. అలాంటి లక్షణాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం చాలా గొప్ప విషయం. దీనికి చాలా విశ్వాసం, నమ్మకం, నిజాయతీ అవసరమని ప్రారంభంలోనే అర్థం చేసుకున్నా.ఈ కథను ధ్యమైనంత వాస్తవికంగా చెప్పాలన్నదే మా నటీనటులు, సిబ్బందిల ఉన్నతమైన ఉద్దేశం అన్నారు. యశ్ మాట్లాడుతూ.. 'ఈ ప్రపంచంలో ఎవరూ వచ్చి 'నేను శ్రీరాముడి పాత్ర పోషించగలన'ని చెప్పలేరు. ఈ పాత్ర పోషించడం అంత సులభం కాదు. రణ్‌బీర్ గొప్పగా నటించారు. సినిమా చూసినప్పుడు అతని నిబద్ధత కనిపిస్తుంద'ని అన్నారు. రెండు భాగాలుగా విడుదల అవనున్న ఈ సినిమా మొదటి భాగం దీపావళికి థియేటర్లలోకి రానుంది.

## సౌండ్ ఇంజనీర్‌గా వస్తోన్న నారా రోహిత్

కథానాయకుడు నారా రోహిత్ జోరుమీదున్నారు. ఒకప్పుడు వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకుని అలరించేవారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఏదో కొత్తదనం ఉందనే భావన ప్రేక్షకులకు కలిగేది. అయితే, కొంతకాలం విరామం తీసుకున్న నారా రోహిత్ గతేడాది 'భైరవం', 'సుందరకాండ' చిత్రాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఇప్పుడు మరోసారి వరుస చిత్రాలతో అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాల కబుర్లు పంచుకుంటున్నారు. రామ్ గన్నీ దర్శకత్వంలో రోహిత్ ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి 'కపాలి' అనే టైటిల్, ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. పురాణాంశాలతో నిండిన సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇక వెంకటేశ్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47'లోనూ నారా రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ లుక్‌ను కూడా చిత్ర నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ శనివారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. దీంతో పాటు, చినిమిల్లి మణికుమార్ దర్శకత్వంలో ఓ వైవిధ్యమైన కథలో నారా రోహిత్ మెరవనున్నారు. ఈ సినిమాకు 'సౌండ్ ఇంజినీర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. నయన్‌సారిక, నరేశ్, రోహిణి, అజయ్, వెన్నెల కిషోర్, సుదర్శన్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com